# చందాదారులకు ముఖ్యవిజ్ఞప్తి!

'రచన' ప్రారంభించిన నాటి నుంచీ....

- ఒక్కసారి మాత్రం ధరను పెంచడం జరిగింది.
- పోస్టల్ ధరలు రెండుసార్లు పెరిగాయి
- అగ్గిపెట్టె ధర రెట్టింపయి రూపాయికి చేరింది. అలాగే అన్నీనూ!
- చందాదారులకు పత్రికపంపే బ్రవున్ కవర్ ధర 60 పైసల నుండి 190 పైసలకు చేరింది.
- న్యూస్ ప్రింట్ ధర రెట్టింపు అయింది.
- రవాణా ఖర్చులు మూడింతలయ్యాయి.
- చందాదారులకు పంపే ప్రతి ఒక్క ప్రతికీ, పోస్టేజి కాకుండా, 15 పైసలు సర్వీసు ఛార్జీ కట్టాలి పోస్టల్ వారికి.

ఇలా చెప్పుకుంటూ పోతే చాలా రకాలుగా పత్రికా నిర్వహణా వ్యయం భారీగా పెరిగిపోయి విశ్వరూప స్థాయిని చేరుకొంది. కర్ణుడి చావుకి కారణాలనేకం అన్నట్లుగా ఉంది పత్రికా నిర్వహణ పరిస్థితి. దీనికి తోడు –

*The Indian Postal Dept revised Foreign Postal Rates from 1st Sept 2008. The increase is very... very....very... high.... three folds. As per new rates the Surface Mail charges itself are more than the present Air Mail charges for Rachana mailing abroad. Earlier when the rates were revised during 1999 we have absorbed the increase. In addition, the existing Service "Registered Newspaper" has been discontinued. Hence we are, now, compelled to revise the Abroad Subscription rates, keeping view the revised Foreign Postal Rates, which will be effective from January 2009 issue. Trust all our Abroad subscribers will take the matter in its correct perspective and cooperate, in future also.*

ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో పత్రిక మనుగడ కోసం పత్రిక ధరను ఇరవై అయిదు శాతం మాత్రమే పెంచుతున్నాము.

తదనుగుణంగా సబ్‌స్క్రిప్షన్ రేట్లను స్వల్పంగా సవరిస్తున్నాము. విదేశీ సబ్‌స్క్రిప్షన్ రేట్లను కొత్త పోస్టల్ రేట్లను దృష్టిలో ఉంచుకొని సవరిస్తున్నాము.

**విడి ప్రతి వెల : రు. 25/- US $ 7**

**స్వదేశీ చందా వివరాలు :**

12 సంచికలకు :: రు. 270 మాత్రమే!
(రు. 30 ఆదా!)
24 సంచికలకు :: రు. 510 మాత్రమే!
(రు. 90 ఆదా!)
36 సంచికలకు :: రు. 765 మాత్రమే!
(రు. 135 ఆదా!)
48 సంచికలకు :: రు. 1020 మాత్రమే!
(రు. 180 ఆదా!)
60 సంచికలకు :: రు. 1275 మాత్రమే!
(రు. 225 ఆదా!)
100 సంచికలకు :: రు. 2100 మాత్రమే!
(రు. 400 ఆదా!)
జీవిత చందా : రు. 6000 మాత్రమే!

**విదేశీ చందా వివరాలు :**

**సర్ఫేస్ మెయిల్ ద్వారా**
12 సంచికలకు - US $ 66 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 330 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 400

**ఎయిర్ మెయిల్ ద్వారా**
12 సంచికలకు - US $ 105 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 368 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 450

**గమనిక :**

- ప్రస్తుత స్వదేశీ చందాదారుల కాలపరిమితిలో మార్పు ఉండదు. చందా పొడిగించుకునేటప్పుడు కొత్త రేట్లు వర్తిస్తాయి.
- ప్రస్తుత విదేశీ చందాదారుల కాలపరిమితి పెరిగిన ఫారిన్ పోస్టల్ రేట్ల ప్రకారం సవరించబడ్డాయి.
- సవరించిన రేట్లు జనవరి 2009 నుండి అమల్లోకి వచ్చాయి.
- ఇక మీదట కొత్త చందాదారులు / పొడిగింపు చందాదారులు జనవరి 2009 సంచిక నుండి ప్రచురింపబడే చందా కూపన్లను మాత్రమే పూర్తిచేసి పంపాలి. పాత సంచికల లోనివి వాడరాదు.

రచనాభిమానులందరూ ఈ స్వల్పభారాన్ని భరించి ఎప్పటిలా తమ సహకారాన్ని అందించగలరని ఆశిస్తున్నాము.

– సంపాదకుడు

సంపుటి:8
సంచిక : 12
మార్చి : 2009

# రచన
ఇంటింటిపత్రిక

196

పేజీలు : 100
వెల : రూ. 25/-

ముఖచిత్రం-1 : రెండు ఆస్కార్ పురస్కారాల స్వీకర్త శ్రీ **ఎ.ఆర్.రెహమాన్** ::: ముఖచిత్రం-2 : ఘనసన్మానం : చిత్రకారుడు : **అన్వర్**

చిరునామా : 1-9-286/2/P, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్ - 500 044. ఫోన్ : (ఆ): 27071500 (ఇ):27077599
***email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com   www.rachana.net***



సంపాదకీయం..... 5

ప్రత్యేకరచన :: వసుంధర 6


## కథలు


అనగనగా ఒక మంచి కథ :

జీవిత వలయాలు - యద్దనపూడి సులోచనారాణి 17

వలయం - పెద్దింటి అశోక్‌కుమార్ 28

శ్రీవాణిగారి కథ - పొత్తూరి విజయలక్ష్మి 35

ఇస్తినమ్మ వాయినం -
పుచ్చుకుంటినమ్మ వాయినం - జి.యస్.లక్ష్మి 41

వలయం - పెరుమాండ్ల శ్రీదేవి 47

అనువాద కథ :: ఋణానుబంధం
-ఒరియా : ప్రదోష్ మిశ్రా :: తెలుగు : మహీధర రామశాస్త్రి 55

కథాప్రహేళిక కథ :: సుందరమ్మగారి అబ్బాయి
- అల్లాడ స్నేహలత 61

కథాపీఠం కథ : నిర్ణయం
- ఎ.అన్నపూర్ణ 82

రక్తంలో..... - డా. ఎ.సుబ్బారావు 87

పూజ - ఛాయామల్లిక్ 92


## శీర్షికలు


పజిలింగ్ పజిల్ :: నిర్వహణ : డా॥ ఎన్. సురేంద్ర 8

సాహితీ వైద్యం - వసుంధర 74

రచనాసమీక్ష - పి.వి.ఆర్. 94


## సీరియల్ రచనలు


మహాద్భుత మందుల మాంత్రికుడు
- కవన శర్మ 12

రాధాకళ్యాణం - అల్లాడ స్నేహలత 68

అమెరికామెడీ కబుర్లు - వంగూరి చిట్టెన్ రాజు 95


## అక్కడక్కడక్కడా

## కార్టూన్లు





**ఈ నెల ముఖచిత్రం - సంపాదకీయం .....**

**ఈ** నెల సంపాదకీయానికి దర్పణం పడుతూ చిత్రకారుడు శ్రీ అన్వర్ వ్యంగ్య ముఖచిత్రం చిత్రీకరించారు. పత్రిక అచ్చుకి పంపబడే తరుణంలో, ఈరోజు ఉదయమే (ఫిబ్రవరి, 23), ప్రప్రథమంగా ఒక భారతీయుడు – శ్రీ ఎ.ఆర్.రెహమాన్ – రెండు ఆస్కార్ పురస్కారాలు పొందిన వార్త ప్రకటితమైంది. తయారైన ముఖచిత్రమూ, ఈ వార్తా – రెండూ సత్కారాలకి సంబంధించినవి కావడం కేవలం యాదృచ్ఛికం! మొదటిది ఆత్మగౌరవాన్ని హేళన చేసేదయితే రెండోది భారతీయులందరి ఆత్మగౌరవాన్ని యినుమడింపజేసేది కావడం విశేషం! కాబట్టి ఈ నెల ముఖచిత్రాన్ని ఈ రెండు కోణాల్లోనూ వీక్షించాలని మనవి.

– సంపాదకుడు

**సలహాదార్లు**
కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**
పి.ఆర్. మార్కెటింగ్
1-2-559/సి, మొదటి అంతస్థు,
నల్లకుంట, హైదరాబాద్-44
ఫోన్: 040 -27612041
**సంపాదకుడు**
వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి
**అసోసియేట్ ఎడిటర్**
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

**కొం**దరు స్వీయ దిశానిర్దేశనం చేసుకుని ఉత్తములను సత్కరిస్తుంటారు.

**కొం**దరు సత్కార కార్యక్రమాలను వృత్తిగా స్వీకరిస్తారు. ఆ మధ్య హైదరాబాద్‌లోని రామ్‌నగర్‌లోని ఓ నివాసి చాలా సంవత్సరాలుగా సినిమావారికి అనేకరకాలుగా – మొదటి రోజున హీరో కటౌట్‌లు కట్టడం దగ్గర్నించి హాలులో జనాన్ని నింపడం వరకూ.... ఆడని సినిమాలకు హౌస్‌ఫుల్ చేయడం వరకూ.... – యిలా ఎన్నో రకాలగా 'ఆర్జిత సేవలు' అందిస్తుంటాడట – అతని విపుల పరిచయం ఒక దినపత్రికలో ప్రచురితమయింది. 'ఔరా!' అని అనుకోక తప్పలేదు. ఇది సాహిత్య కార్యక్రమాలకూ విస్తరించింది.

**కొం**దరు ఓ మూల కూర్చుని తమకు తోచిన సాహిత్య వ్యాసంగం కొనసాగిస్తూ వుంటారు. వీరికీ సన్మానాలూ, సత్కారాల పట్ల చిరాకు, చీదర. ఆత్మానందం వీరి ఆంతర్యం.

❁ ❁ ❁

**పూ**ర్వం వంగదేశపు రాజుగారొకరు సత్ సాహిత్యాభిమాని. ఎక్కడ ఉత్తమ పండితులున్నా ఆదరించి సన్మానిస్తుంటాడు. అలాంటి వారిని సత్కరించే సభలు నిర్వహించేందుకు ఒక దళపతిని చేరదీశాడు. పురవీధిలో బాగా అడుక్కునే వాడి దగ్గర్నించి ఉద్దండ పండితుడి దాకా ఎవరినైనా గాలం వేసి పట్టితెచ్చి రాజుగారి చేత సత్కరింపజేస్తుంటాడు. అలాంటి సత్కారాలు తొంభై తొమ్మిది పూర్తయిన మీదట నూరవ సత్కార కార్యక్రమం భారీగా తలపెట్టారు. దేశదేశాల్లోని పండితాగ్రగణ్యులు గాలాని చిక్కుకుని సభాప్రాంగణంలో ఆశీనులైనారు. దళపతి నేతృత్వంలో రాజుగారు సత్కార కార్యక్రమాలను పూర్తిచేశారు. కొలువు ముగిసిందని ప్రకటించారు. అందరూ సభాప్రాంగణం వీడి యింటి దారులు పట్టారు.

సత్కార కార్యక్రమం ప్రారంభం నుంచీ ఓ విప్రకుమారుడు అక్కడ తారట్లాడుతున్నాడు. అంతకు కొన్ని రోజుల ముందే రాజుగారు తను వ్రాసిన కావ్యానికి శుద్ధ ప్రతి తయారు చేయమని అతనిని కోరారు. ఆ శుద్ధప్రతిని రాజుగారికి అందజేయాలన్న అతని తాపత్రయం కొలువు ముగిసినా నేరవేరలేదు. చివరాఖరికి రాజుగారు సభాప్రాంగణం బయటకొచ్చినప్పుడు అతను శుద్ధప్రతిని అందజేయబూనాడు. అదిగో – అప్పుడు దళపతి ప్రత్యక్షమై, "మహారాజా! మీరు ముఖ్యమైన మరో సత్కారం జరూరుగా చెయ్యాలి... రండి" అంటూ ఊదరగొట్టేశాడు – విప్రకుమారుని కరము పట్టి లాగుతూ. అలాగే ఆస్థాన చిత్రకారుని ఎదుట నిలబడి ఆ కమనీయ సన్నివేశాన్ని చిత్రించమన్నాడు (ఈనాటి ఫొటోగ్రాఫర్‌కి ఆనాటి ప్రత్యామ్నాయం). ఈ ఆకస్మిక ఆరుబయట సత్కారకార్యక్రమేమిటాని బిత్తరపోయిన రాజుగారు చేష్టలుడిగి 'సరే వేదాం వీరతాడు' అనుకుని దళపతి అందించిన సత్కార వస్త్రాల్ని అందుకుని విప్రకుమారుని సమీపించారు. విప్రకుమారుడు విచలితుడయ్యాడు. 'ఇలాంటివి నా ఒంటికి పడవు మహారాజా! చిరాకు కూడా – మన్నించండి' అంటూ తను తెచ్చిన శుద్ధప్రతిని అందజేసి, ఆరుబయట చుట్టూ చేరినవారు ఈ వింత ప్రహసనాన్ని వీక్షిస్తుండగా, బిరబిరా నడిచి కనుమరుగైనాడు.

చీకటి రహదారిలో ఒంటరిగా నడుస్తూ విప్రకుమారుడు అనుకున్నాడు – 'సత్కారాల నుంచి నన్ను పరిహరించినందుకు ఎంతో సంతోషమయింది. కాని ఇప్పుడీ వైపరీత్యం ఏమిటి! ఉత్సవమంతా ముగిశాక నేనూ, నా పాండిత్యం తలపుకు వచ్చాయా? ఆరుబయట సత్కారమా? అంతకంటే నా కుటీరం ముందున్న చెత్తకుండీ ప్రక్కన సత్కారం చేస్తే బాగుండేది కదా! ఆ విధంగానన్నా ఆ చెత్తకుండీ రాజుగారి కంటబడివుంటే దాన్ని తొలగించి ఆ దుర్గంధాన్నించి నాకు విముక్తి కలిగించేవారేమో గదా!' అని.

❁ ❁ ❁

**ఎ**వరికైనా, ఎక్కడైనా సత్కారాలు చేయించడమే వృత్తిగా ఎంచుకున్న దళపతి అంతరంగం గొప్పదా?

**త**ను వ్రాసిన కావ్యానికి శుద్ధప్రతి రాసిన విద్వత్‌కవికి సరైన సమయంలో సత్కారం చేయకపోయినా ఆరుబయలులో అయినా చేసే అవకాశాన్ని వినియోగించుకోబోయిన మహారాజు అంతరంగం గొప్పదా?

**ఎ**క్కడైతే నేమి – సత్కారం సత్కారమే గదాని స్వీకరింపక తిరస్కరించిన ఆత్మాభిమాని విప్రకుమారుని అంతరంగం గొప్పదా?

**ఈ** మూడూ మూడు లక్షల వరహాల విలువైన జటిలమైన ప్రశ్నలు. సమాధానాలు ఎవరికి వారే చెప్పుకోవాల్సినవి.

❁ ❁ ❁

**ఆ**నాడే కాదు – ఈనాడూ పునరావృతమవుతున్న కథ ఇది!

శాయి

**196**

**ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**






## స్లమ్.... డాగ్.... మిలియనీర్.... ఆస్కార్

**వసుంధర**

బ్రిటిష్ దర్శకుడు డానీ బాయిల్ మలచిన 'స్లమ్‌డాగ్ మిలియనీర్' - మన మురికివాడల్లో వీధికుక్కల్లా జీవితం గడిపే ఓ ఆశావాది కథ. భారత సంతతివాడైనా, అంతవరకూ భారతదేశంలో అడుగిడని బ్రిటిష్ పౌరుడు దేవ్ పటేల్ ఆ పాత్రని పోషించాడు. ఈ చిత్రం నిర్మాతలకి ఆర్థిక పుష్టితోపాటు అంతులేని ప్రతిష్ఠనీ ఇచ్చింది. థియేటర్స్‌లో ప్రేక్షకులతోపాటు మీడియాకి వీక్షకుల్నీ అమితంగా సాధించిన ఘనత ఈ చిత్రానిది. నిష్పక్ష విశ్లేషకుడిగా పేరుగాంచిన డా. దుగ్గరాజు శ్రీనివాసరావు స్వాతి వారపత్రికలో (ఫిబ్రవరి 13) - 'స్లమ్‌డాగ్‌ని తరిమి కొట్టండి' అని ఆవేదనతో ఒక వ్యాసం వ్రాసారు. ఆ వ్యాసం చదివిన శ్రీ వేమూరి సత్యనారాయణ (గతంలో పాత్రికేయులు, ప్రస్తుతం సినీ ప్రముఖులు - వీరి వివరాలు సంక్షిప్తంగా మా వెబ్‌సైట్లో లభిస్తాయి) తన వ్యాకులాన్ని మాతో ఫోన్లో పంచుకున్నారు. ఒక చిత్రం బాగోగుల్ని భావోద్వేగంతోకాక - సాంకేతికపరంగా మాత్రమే విశ్లేషించాలన్న ఆయన అభిప్రాయాన్ని స్వాతి వారపత్రిక (ఫిబ్రవరి 27) 'సాక్షి'గా ప్రచురించింది. అదే పత్రికలో మరో ఇద్దరు కూడా శ్రీ వేమూరి అభిప్రాయాల్నే బలపర్చుతూ ఉత్తరాలు వ్రాసారు. ఎం.ఎఫ్. హుస్సేన్ 'దేవత'చిత్రాలపై భావోద్వేగానికీ కళాకారు లకీ మధ్య రేగిన వివాదంలాంటిదే ఇది. ఈ విషయమై - మా వెబ్‌సైట్లో పొందుపర్చిన ఆంగ్ల వ్యాసానికి తెలుగుసేత ఇక్కడ అందజేస్తున్నాం. ఆస్కార్ అవార్డులకి ముందు వ్రాయబడ్డ ఆ వ్యాసంలో తగిన మార్పులు చేయడమైనది. ఆంగ్ల వ్యాసానికి లింకు : (http://flatforum.wordpress.com/2009/02/04/slum-dog-millionaire-and-oscar/)

'చాటుగా చూసి వినోదించేవారికి శృంగారంలో అశ్లీలం, ఆర్థికంగా పేదరికం ఒక్కటే' అన్నారు జుగ్ సురయ్యా టైమ్స్ ఆఫ్ ఇండియాలో దినపత్రికలో తన కాలమ్‌లో.

పాశ్చాత్యులకి భారతదేశమంటే - ఎక్కువగా మురికివాడలు - వీధికుక్కలు, కొద్దిగా కోటీశ్వరులు. ఈ విషయమై - గతంలో లతా మంగేష్కర్ (సత్యజిత్ రే సినిమాలని తల్చుకుని), ఇటీవల అమితాబ్ బచ్చన్ (స్లమ్ డాగ్ మిలియమీర్ చిత్రాన్ని ఉద్దేశించి) వంటివారు తీవ్రంగా వాపోయినా భారతీయులు

### ఓ చిన్న పిట్టకథ

విశాఖపట్నం – 1993 ఏప్రిల్ నెలలో అని గుర్తు – హిందూస్తాన్ లీవర్ వారు, అనేక పట్టణాలలో, వారి సేల్స్ పర్సనల్‌ల కాన్ఫరెన్స్‌ల సందర్భంగా ముగింపు రోజున శ్రీ యస్.పి. బాలసుబ్రహ్మణ్యంగారి సంగీత విభావరి ఏర్పాటు చేయడం ఒక విశేషం! విశాఖలో ఆ కార్యక్రమానికి బాలుగారు పిలవగా వెళ్ళడం జరిగింది. ఆంధ్రా యూనివర్సిటీ ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో కార్యక్రమానికి ముందు సాటి సంగీత వాద్యకారులందర్నీ పేరుపేరునా పరిచయంచేస్తూ, "ఇతను పొట్టివాడు...గట్టివాడు...త్వరలో గొప్పవాడు అవుతాడు" అని ఆనాటి కీబోర్డ్ ఆపరేటర్ అయిన ఎ.ఆర్.రెహమాన్‌ని ప్రేక్షకులకు చూపిస్తూ , అతని వీపు తడితూ, పరిచయాశీర్వచనాలు పలికారు. ఆ ఆశీర్వచనాలు నేడు కొండంత ఎత్తున ఫలించేయి. మరిన్ని ఎత్తులకు ఎదగాలని కోరుకుంటూ..... – శాయి

ఒప్పుకోక తప్పని విషయమొకటుంది. పాశ్చాత్య దేశాల్లో పేదల్ని గుర్తించాలంటే ముందు పేదరికాన్ని నిర్వచించాలి. మన దేశంలో పేదలే పేదరికానికి నిర్వచనం.

1970లలో ఇందిరాగాంధీ 'గరీబీ హటావో' అంటూ నినదించి తన ముఖ్యలక్ష్యాన్ని చాటింది. ఆమె హయాంలో మన దేశం - 1971లో పాకిస్తాన్‌తో యుద్ధంచేసి గెలిచింది. 1974లో అణుపరీక్ష జయప్రదంగా చేసింది. 1975లో ఎమర్జెన్సీ చవి చూసింది. 1982లో ఆసియా క్రీడోత్సవాలు అట్టహాసంగా నిర్వహించి, వాటి వీక్షణకి యావద్దేశాన్నీ టీవీతో అనుసంధిం చింది. మధ్యలో రెండేళ్ళు తప్పుకోవాల్సొచ్చినా 1984లో హత్యకి గురయ్యేవరకూ దేశానికి ప్రధానిగా కొనసాగిన ఇందిర ముఖ్యలక్ష్యం మాత్రం ఇంకా లక్ష్యంగానే ఉండిపోయింది. ఇప్పుడు రానున్న ఎన్నికల్లో మళ్ళీ 'గరీబీ హటావో' - వాద్య ఘోష కావచ్చంటున్నారు.

మరి మన పేదరికంపట్ల పాశ్చాత్యదృక్పథానికి సంతాపమెం దుకు? మన సినీతారలు ఒకో సినిమాకి కోట్ల రూపాయలు పారితోషికంగా తీసుకుంటారు. దివ్య భవనాల్లో నివసిస్తారు. జీవనయానంలో తప్పనిసరిగా ఎదురయ్యే మురికివాడల్ని అలవాటుగా అలవోకగా దాటేటప్పుడు వారిలో ఏ విధమైన భావోద్వేగం ఉండదు. మనకలవాటని పాశ్చాత్యులకూ మురికి వాడ అలవాటు కాలేదు కదా. మురికివాడలూ, వీధికుక్కలూ మాత్రమే మనకి సంబంధించిన నిజం కాకపోవచ్చు-కానీ అవి నిజమే కదా! ఏ నిజాన్ని ఇతరులు గ్రహించాలీ అన్నది మనం నిర్దేశించలేం. పాశ్చాత్యులు మన లేమికి ప్రాధాన్యమివ్వడం ఉద్దేశ్యపూర్వకమే కావచ్చు. అలా కాకూడదనుకుంటే- పేదరికం నిర్మూలనకి 'చిరకాల నినాదస్వరం' తొలగించి 'అచిరకాలంలో నిర్గమద్వారం' చూపడమొక్కటే మార్గం. మన పేదరికాన్ని మనమే పట్టించుకోక - ఇతరులు పట్టించుకున్నారని ఉద్రేకమేల? మగడు కొట్టకుండా చూసుకోవాలిగానీ - కొడితే తోడికోడలు నవ్విందని ఉక్రోషమేల?

ఇక 'స్లమ్ డాగ్ మిలియనీర్' చిత్రం విషయానికొస్తే నేనది ఇంకా చూడలేదు. ప్రసిద్ధ సమీక్షకుల మెప్పు పొంది- 4 గోల్డెన్ గ్లోబులు, మరిన్ని బహుమతులు తర్వాత ఇటీవలే 8 ఆస్కార్లు కూడా సాధించిన అపూర్వ చిత్రమది. ఇప్పుడా చిత్ర సంగీత దర్శకుడు ఏ ఆర్ రహమాన్ రెండు ఆస్కార్లు సాధించి - ఆ విభాగంలో ఆస్కార్ గౌరవం పొందిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టిం చాడు. ఐతే రహమాన్ గొప్పతనం ఈ ఆస్కార్‌కి ముందునించీ ఉంది. ఆయన ప్రతిభకి ఆస్కార్ ఆసరా అవసరమా?

తెలుగులో ఆటపాటలు జంటపదం. అంతర్జాతీయపరంగా ఆటలు వేరు, పాటలు వేరు. క్రీడాకారుల నైపుణ్యం అంచనాకి కొలతలు, నియమాలు ప్రధానమైతే పాటకి అభిరుచే ప్రాణం. అమెరికన్స్ క్రికెట్‌పైనా, భారతీయులు బీచ్ వాలీబాల్‌పైనా తక్కువ ఆసక్తి చూపడం- ఆటల్లోనూ అభిరుచికి ప్రాధాన్య ముందని తెలియజేయదా అనుకోవచ్చు. కానీ పోటీల విష యంలో - ఆటల్లో అంతర్జాతీయంగానైనా అందరికీ నియమాలొక్కటే. కానీ అభిరుచికే ప్రాధాన్యమిచ్చే సంగీత సాహిత్యాల్లో అంతర్జాతీయ పోటీ అర్థరహితం. 'హారీ పోటర్' నవలని 'సహస్ర శిరచ్ఛేద అపూర్వ చింతామణి'తో పోల్చ గలమా? ఆస్కార్, నోబెల్ - బహుమతులు పాశ్చాత్యుల అభి రుచిని అనుసరిస్తాయి. మధుమతి (బిమల్ రాయ్), నవరంగ్ (శాంతారాం), లగాన్ (అసుతోష్ గోవారీకర్) వంటి హిందీ సినిమాలు, మాయాబజార్ (కె.వి. రెడ్డి), శంకరాభరణం (విశ్వనాథ్), గోదావరి (శేఖర్ కమ్ముల) వంటి తెలుగు సినిమాలు - ఆస్కార్‌ని ఆకర్షించకపోతే- అది ఆస్కార్ పరిమితి. ముత్యాల ముగ్గు చిత్రానికి ముళ్ళపూడి వెంకటరమణ అందించిన 'నభూతో నభవిష్యతి' సంభాషణలు - ఏ ప్రమాణంలో చూసినా - మరే ఇతర భాషలోనైనా సాధ్యమా అనిపిస్తుంది. అవి 'ఎప్పటికీ గొప్పవి' అనే విభాగంలో నమోదు కావాలని మనమంటే ఆస్కార్ అర్థం చేసుకుంటుందా, అంగీకరిస్తుందా?

నౌషాద్ నుంచి కీరవాణి దాకా - భారత సినీ సంగీతంలో ఎందరో మహానుభావులు. రహమాన్ వారిలో ఒకడు మాత్రమే. ఇప్పుడతడికి అరుదైన ఆస్కార్ గౌరవం లభించిందంటే - అతడి సంగీతం పాశ్చాత్యుల అభిరుచికి కూడా దగ్గర్లో ఉన్నదను కోవాలి. మా అభిప్రాయంలో అతడి 'లగాన్' సంగీతం - 'స్లమ్‌డాగ్ మిలియనీర్'ని మించినదని. అతణ్ణి అభినందించేముందు - అతడి గొప్పతనానికి ఆస్కార్ ముద్ర అవసరం లేదని గుర్తిద్దాం.

వినసొంపైన సంగీతంతో, కనసొంపైన దృశ్యాలతో మన చలనచిత్ర నిర్మాతలు ఎన్నో అర్థవంతమైన చిత్రాలు తీసారు. పాశ్చాత్యులకి 'స్లమ్‌డాగ్ మిలియనీర్' నచ్చితే వారి ఎంపికని గౌరవిద్దాం, లేదా వారి అభిరుచికి జాలిపడదాం. వారికి వ్యతిరేకంగా కంఠశోష మాత్రం వృథా. ఒక విదేశీ యాత్రికుడు, 'నేను తాజ్‌మహల్ చూడను - మురికివాడల్నీ, వీధికుక్కల్నీ మాత్రమే చూస్తాను' అంటే కష్టమైనా నష్టమైనా అదతడి ఇష్టానిది. ఆ ఇష్టం మనని బాధించకూడదు. ఎటొచ్చీ - మురికివాడల ఉనికి మనకవమానమనుకుంటే మాత్రం అవమానపడడమొక్కటే చాలదు. అంతకిమించి ఇంకేమో చేయాలి.

**చివరి మాట :**

స్లమ్‌డాగ్ మిలియనీర్ చిత్రాన్ని భారతీయుడు తీసి ఉంటే - ఆ చిత్రంలో ఏ విభాగానికైనా ఆస్కార్ నామినేషన్ ఆస్కారముండేదా? సత్యజిత్ రేని చరమ దశలో (1992) - సినీరంగంలో 'లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్'కి 'ఆనరరీ అవార్డు'తో సత్కరించిన ఆస్కార్ వారికి జవాబు తెలుసు. ●

# జీవిత వలయాలు

అనగనగా ఒక మంచి కథ...



"అబ్బబ్బ.... నన్ను చంపకు శైలా! ఆ పుస్తకాలకి, నాకు సహస్రామడల దూరం. మరేదయినా చెప్పు. నిముషాల మీద విజయం సాధిస్తాను"

"అలా అనకండి. జీవితంలో మరేమీ మిమ్మల్ని కోరను. ఇది ఒక్కటే నా కోసం చెయ్యండి. మిమ్మల్ని యేమీ కష్టం చెయ్యమనటం లేదుగా. చక్కగా చదువుకోమంటున్నాను. కావాలంటే నేను సాయం చేస్తాను. నా ఈ ఒక్క కోరికా ముద్దుగా చెల్లించండి" – శైలజ ప్రాధేయపూర్వకంగా అడిగింది.

"నన్నలా ప్రాధేయపడకు. సంవత్సరం క్రితం గిరాట్టు కొట్టిన పుస్తకాలు మళ్ళీ తీసుకుని యిప్పుడు చదవాలంటే యెంత కష్టమో నీకు తెలియదు. అయినా యిప్పుడు నేను బి.ఎ.ని కాకపోతే మటుకు ఏం? వచ్చిన లోటు ఏమిటి? నువ్వు బి.ఏ.విగా – నాకది చాలు" – శ్రీధర్ భార్య మీద విసుక్కుంటూ అన్నాడు.

"నా పందెం గురించి తెలిస్తే మీరలా మాట్లాడరు" – శైలజ తల వంచుకుని అంది.

"ఏవిటా పందెం?" – వంగిన శైలజ ముఖాన్ని తనివిదీరా చూస్తూ అడిగాడు.

శైలజ చెప్పటం మొదలు పెట్టింది.

''అన్నయ్యా, నేనూ ఒక రోజున వాదనలో పందెం వేసుకున్నాం. నేను బి.ఎ. జూనియర్ చదువుతుండగా ఒక రోజు రాత్రిపూట అన్నమాట. ఆ రాత్రి మాటల మీద మా యిద్దరికి స్త్రీకి యెక్కువ పట్టుదలా? పురుషునికి యెక్కువ పట్టుదలా? అనే సమస్య వచ్చింది. స్త్రీలకు పట్టుదల జాస్తి అని అన్నయ్యకు అనేక ఉదాహరణలు చూపించాను. పురుషుడికి పట్టుదల యెక్కువని అన్నయ్య కూడా కొన్ని సంఘటనలు చెప్పాడు. నాన్నగారు, అమ్మగారు వూరికే మా వాదన వింటూ కూర్చున్నారు.

"స్త్రీల హృదయం చాలా సుకుమారంగా ఉంటుంది. వాళ్ళ పట్టువిడుపులతో బిగువు వుండదు. ఎంత కఠిన హృదయంగల స్త్రీ అయినా పట్టుదల యిట్టే సడలిపోతుంది" అన్నాడన్నయ్య.

"స్త్రీలను గురించి నీకు వాస్తవంగా తెలియదు. నీది కేవలం పుస్తకాల జ్ఞానం. దాన్నాధారం చేసుకుని మాట్లాడబోకు. అవసరమైతే పురుషుడి కంటే స్త్రీయే ధైర్యంగా ముందడుగు వేస్తుంది. పురుషుడు గూడా ధైర్యం చూపించలేని సమయంలో స్త్రీ ముందుకు వచ్చి ఫలితాన్ని సాధించిన సంఘటనలనేకం వున్నాయి" అన్నాను.

"స్త్రీల తరుపున ప్రతినిధిలాగ మాట్లాడుతున్నావే?"

"నువ్వు పురుషుల వైపు ప్రతినిధివి కదూ!"

తర్వాత మా యిద్దరి వాదం పోయి పోయి చివరకు ప్రతిజ్ఞల వరకు వచ్చింది.

"ఆల్ రైట్. సరే. అందరి విషయాలూ అనవసరం. మనమిద్దరమే పందెం వేసుకుందాం. నేను స్కూల్ ఫైనల్ పాసయిన అమ్మాయిని చేసుకుంటాను – నువ్వు ఇంటర్ పాసయిన వాడిని చేసుకో. నేను నా భార్యను ఇంటర్‌కి చదివిస్తాను. నువ్వు నీ భర్తని గ్రాడ్యుయేట్ చెయ్యి. ఇదే పందెం. చిన్నదేగా. ఒప్పుకుంటావా మరి?" – అన్నయ్య సవాల్ చేసాడు.

"ఊరికే కూచుని వాదించుకుని వాదించుకుని, ఈ ప్రతిజ్ఞలు తీసుకెళ్ళి జీవితాలకు అంటగట్టుకుంటారట్రా. ఏదో కాసేపు యిద్దరికీ తెలిసినవి మాట్లాడుకున్నారు. బిగ్గరగా వాదించుకున్నారు. అంతేగాని మీ మొహం ప్రతిజ్ఞ లేమిటి?" – అమ్మ యింక వూరుకోలేక చివాట్లు పెట్టింది.

"నీ కెందుకే మధ్య? వాళ్ళ బలాబలాలు వాళ్ళే చూసుకుంటారు. ఆ మాత్రం ధైర్యం లేకపోతే పందాలెందుకు వేసుకుంటారు?"

నాన్నగారి మాటలు మా యిద్దరిలో మరింత పట్టుదల కలిగించాయి.

"అది సరేగాని నువ్వు గూడా ఇంటర్ పాసయిన అమ్మాయినే చేసుకోవాలి. పరుగు మొదలు పెట్టేముందు ఇద్దరం ఒకే స్థలం నుంచి పరుగెత్తాలి కదా!" అన్నాను.

"కాదులేమ్మా. పందెం బాగానే వుంది. అలాగే వుంచు" అన్నారు నాన్నగారు.

చివరికా పట్టుదలే మిమ్మల్ని వివాహం చేసుకోవటానికి పురిగొల్పింది. మన వివాహానికి నాకుగల పట్టుదలను చూసి మన బంధువులే గాదు, బహుశా మీరు గూడా ఆశ్చర్యపోయే వుంటారు" – శైలజ

(మిగతా భాగం పత్రికలో చదవండి)

## యద్దనపూడి సులోచనారాణి

# శ్రీవాణిగారి కథ

బస్టాపులో నిలబడ్డారు పద్మ, సావిత్రి. వాళ్ళిద్దరూ ఒక గవర్నమెంట్ అండర్ టేకింగ్ సంస్థలో పనిచేస్తున్నారు. వాళ్ళ కంపెనీ బస్ రావాలి. ఎదురు చూస్తూ కబుర్లు చెప్పు కుంటున్నారు.

పద్మ హఠాత్తుగా మాటలు ఆపేసింది.

"ఆ వస్తున్నది శ్రీవాణిగారు కదూ!" అంది.

"ఎక్కడ?" అడిగింది సావిత్రి.

"అదుగో నడుచుకుంటూ వస్తున్నారు" చెప్పింది పద్మ.

"ఛ. శ్రీవాణిగారు నడుస్తూ ఎందు కొస్తారు? కార్లో వస్తారు గానీ! ఎవర్ని చూసి ఎవరనుకున్నారో మీరు" అంది సావిత్రి.

"కాదు సావిత్రిగారూ అదుగో ఆవిడే" అంది పద్మ.

అంతలోనే దగ్గరకు వచ్చేసింది శ్రీవాణి.

బాగా దగ్గరికి వచ్చాక "నమస్తే మేడమ్" అంది పద్మ చేతులు జోడించి.

నవ్వుతూ ప్రతి నమస్కారం చేసి వెళ్ళి పోయింది శ్రీవాణి.

"అదేవిటలా వుంది ఆవిడ?" అంది పద్మ.

"నిజమే. ఏమిటంత పేదగా వుంది?" అంది సావిత్రి.

ఆశ్చర్యంగా ఆవిడ వెళ్ళిన వైపే చూస్తూ వుండిపోయారిద్దరూ.

బస్ వచ్చి హారన్ కొట్టేసరికి ఉలిక్కిపడి బస్సెక్కారు.

బస్సులోనూ ఆవిడ గురించే మాట్లాడుకున్నారు.

శ్రీవాణిగారు చాలా మంచి వ్యక్తి. వృత్తిరీత్యా లాయరు. ఆవిడ భర్త రంగశాయిగారు. ఇంజనీరింగ్ అయ్యాక డబుల్ పిహెచ్.డి. చేశారు. అమెరికా వెళ్ళి పదిహేనేళ్ళుండి తిరిగి వచ్చి స్వంతంగా ఇండస్ట్రీ పెట్టుకున్నారు. వాళ్ళకి పిల్లలు లేరు.

శ్రీవాణిగారు తమ కంపెనీకి లీగల్ వ్యవహారాలు చూస్తారు. సంఘసేవ చేస్తారు.

పద్మ వాళ్ళ కంపెనీకి మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీవాణిని పిలిచారు. ఆవిడ వచ్చారు. మంచి ఒడ్డూ పొడుగూ – చూడచక్కని రూపం. మెళ్ళో రెండు పేటల మంగళ సూత్రాల గొలుసు, నల్లపూసలు, చేతుల నిండుగా బంగారు గాజులు, రవ్వల దిద్దులు. సింపుల్‌గా వున్న కంచి పట్టుచీర. వాటన్నింటినీ మించిన చిరునవ్వు. ఆ రూపం చూసి ముగ్ధులైన వారు ఆవిడ ఉపన్యాసం విని మరింత పరవశించారు.

"ప్రస్తుత సమాజంలో ఎంతోమంది స్త్రీలు డిప్రెషన్‌తో బాధపడుతున్నారు. అటువంటి వారు డాక్టర్ల చుట్టూ తిరక్కుండా వున్నంతలో ఆనందాన్ని వెతుక్కోవాలి. రోజులో కొంత సమయం ఇతరుల గురించి ఆలోచించండి. వారు మన బంధువులు మిత్రులు కానవసరం లేదు. కంటికెదురుగా కనిపించే వారిని తీసుకోండి. వారి కష్టం మీ కష్టంగా భావించి వారికి సహాయం చెయ్యండి.

"ఆ సహాయం వేలో,లక్షలో కానవసరం లేదు. మనకే మాత్రం నష్టం కలిగించ కుండానే మనకెంతో మనశ్శాంతిని కలిగించే సాధనాలు ఎన్నో వున్నాయి.

"ఉదాహరణకి ఆ మధ్య నాకు ఒక అమ్మాయి కనిపించింది. పాతబట్టలకు స్టీలు సామానులు అమ్మడం ఆ అమ్మాయి వృత్తి. చేతిలో నెలల పసిబిడ్డ వున్నాడు. వాడికి ఆ అమ్మాయి ఒక నైలాన్ చొక్కా తొడిగింది. ఎండ మండిపోతోంది. గుక్కలు పెట్టి ఏడుస్తున్నాడు. నాకు జాలి వేసింది. ఆ అమ్మాయిని రమ్మన్నాను.

"'బట్టలు వెయ్యండి అమ్మగారూ' అంది రాగానే. 'బట్టలు కాదులే నువ్వు అలా కూర్చో' అని చెప్పి మిగిలిన అన్నం ఇంత మజ్జిగ వేసి తినమని చెప్పాను. ఆ అమ్మాయి అన్నం తినేలోగా ఇంట్లో వున్న పాత పంచె చింపి మిషను మీద నాలుగు జుబ్బాలు కుట్టాను. నైలాన్ చొక్కా విప్పి మెత్తని నూలు చొక్కా తొడిగేసరికి ఆ పసివాడి ఆనందం వర్ణనాతీతం. వాడిని చూసి వాడి తల్లి మురిపెం వర్ణనాతీతం. వాళ్ళిద్దర్నీ చూస్తుంటే నాకు పట్టరాని ఆనందం కలిగింది. ఇటువంటి ఆనందం అప్పుడప్పుడు అనుభవిస్తూ ఉంటే డిప్రెషన్ దగ్గరకు రాదు. అంటూ ఆవిడ ఉపన్యసిస్తూ వుంటే కరతాళధ్వనులు మిన్నుముట్టాయి. ఫంక్షన్ అయ్యాక చాలామంది ఆవిడ ఆటోగ్రాఫ్ తీసుకున్నారు. వారిలో పద్మా సావిత్రి కూడా వున్నారు.

అటువంటి మనిషి ఇవ్వాళ కీలుముడి, పాతబడిపోయిన చీరె, మెళ్ళో మామూలు నల్లపూసల దండ, చేతికి మట్టిగాజులు –

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

**పొత్తూరి విజయలక్ష్మి**

## చందాదారులు కండి!
## కొంత సొమ్ము ఆదా చెయ్యండి!

**స్వదేశీ చందా వివరాలు :**

12 సంచికలకు :: రు. 270 మాత్రమే!
(రు. 30 ఆదా!)
24 సంచికలకు :: రు. 510 మాత్రమే!
(రు. 90 ఆదా!)
36 సంచికలకు :: రు. 765 మాత్రమే!
(రు. 135 ఆదా!)
48 సంచికలకు :: రు. 1020 మాత్రమే!
(రు. 180 ఆదా!)
60 సంచికలకు :: రు. 1275 మాత్రమే!
(రు. 225 ఆదా!)
100 సంచికలకు :: రు. 2100 మాత్రమే!
(రు. 400 ఆదా!)
జీవిత చందా : రు. 6000 మాత్రమే!

**విదేశీ చందా వివరాలు:**

**సర్ఫేస్ మెయిల్ ద్వారా**
12 సంచికలకు - US $ 66 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 330 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 400

**ఎయిర్ మెయిల్ ద్వారా**
12 సంచికలకు - US $ 105 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 368 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 450

గమనిక : విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.

## చందా కూపను
(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)

పేరు :..........................................................................................
పత్రిక పంపవలసిన
పూర్తి చిరునామా :
...........................................................................
..........................................................................................
..........................................................................................
..........................................................................................

ఫోన్ నెం. : పిన్ [ | | | | | | ]

Sub. Code No. [ | | | ]

Amount Rs....................................................................

D.D/Cheque/M.O. No : ......................... Date.................

To be drawn in favour of "**RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add Rs.**50/-** (for amounts upto Rs.1000/-) and Rs.**65/-** (for amounts above Rs.1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

196

1-9-286/2/P,
విద్యానగర్,
హైదరాబాద్ - 500 044

Your e-mail ID : .................................................................



'భిన్నత్వంలో ఏకత్వం' అంటే నాకు 'ఆంజనేయులూ – సువర్చలా' గుర్తుకొస్తారు.

వాళ్ళిద్దరూ భిన్నధృవాలు.

ఆంజనేయులు మెతకదనమే సువర్చలని గయ్యాళిగా నలుగురూ అనుకునేటట్టు చేస్తోందనుకుంటాను. వాళ్ళిద్దరూ భార్యాభర్తలు కావడమొక్కటే వారి మధ్య ఏకత్వానికి చిహ్నం!... ఎందుకంటే, వాళ్ళిద్దరూ కలసి నడిచింది పెళ్ళినాటి సప్తపదిలో మాత్రమే!

ఆంజనేయులు చూట్టానికి ఫరవాలేదు కానీ, సువర్చల అందమే అతడిని అనాకారిగా కన్పించేటట్టు చేసి ఉండవచ్చు!

అంతకన్నా ముఖ్యంగా.... ప్రభుత్వోద్యోగం వెలగబెడుతున్న నిక్కచ్చి ఆంజనేయులు – రెండు చేతులా సంపాదించేస్తున్న తన సహోద్యోగులతో పోలిస్తే 'చేతగాని చవట' అయిపోవడం!

ఈ విషయాన్ని తేలికగా తీసుకోలేని సువర్చల తరచుగా నీరు జారడంతో మొదలుపెట్టి.... ఆంజనేయులు పదవీ విరమణ చేసేనాటికి నోరు చేసుకోవడం దాకా వచ్చిందంటే ఆవిడ తప్పా?

అన్నట్టూ... పిల్లల్లేకపోవడం కూడా ఆవిడ అశాంతికి ఒక కారణం కావచ్చు!

ఇక ప్రస్తుతమేమంటే...

ఈ మధ్యనే ఆంజనేయులు గతించాడు....

ఇంతలో సువర్చల పేరున ఒక ఉత్తరం వచ్చింది.

ఆంజనేయులు స్నేహితుడి దగ్గర్నించి... తన మరణానంతరం పంపమని ఒక పొట్లం ఇచ్చాడుట!





నిర్వేదంగా పొట్లం విప్పిచూసింది సువర్చల.

... ఒక సాలగ్రామం... నాలుగు బంగారు పువ్వులూనూ!

మరో చిన్న కాయితం మీద –

'వచ్చే జన్మలోనైనా నీకు తగిన భర్త దొరకాలని ఈ అసమర్థుడి కోరిక' అని రాసి ఉంది.

❖ ❖ ❖

మర్నాటి ఉదయం మొదలుపెట్టి నిత్యం మడిగా బంగారు పూలతో పూజ చేస్తూనే ఉంది సువర్చల... ఆంజనేయులు పటానికి!!! ❖